రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

రేపు మొయినాబాద్‌కు కలెక్టర్ నారాయణ్‌రెడ్డి

-మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్

మొయినాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేప్పటిన భూభారతి చట్టం2025పై రేపు అనగా ఏప్రిల్ 25న మొయినాబాద్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ తెలిపారు. మొయినాబాద్ మున్సిపాలిటీలోని సురంగల్ దారిలో ఉన్న స్టార్ కన్వెన్షన్‌లో సమయం 12:30 గంటల సమయానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ్‌రెడ్డి వస్తున్నట్లు ఆయన చేతులమీదుగా నూతన రెవెన్యూ చట్టం 2025 భూభారతి అవగాహన సదస్సు ఉంటుందని, ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, వివిధసంఘాల నాయకులు వివిధశాఖల అధికారులు, సిబ్బంది, పత్రికావిలేకర్లు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేస్తున్నామని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ తెలియజేశారు.

ప్రధాన రహదారులపై అక్రమ కట్టడాల తొలగింపు

శంకర్‌పల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

శంకర్‌పల్లిలోని ప్రధాన రహదారులపై ఆక్రమిత కట్టడాలను బుధవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేశ్, టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్, సిబ్బంది అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకటేశం మాట్లాడుతూ రోడ్డు పక్కన షాపుల వల్ల వినియోగదారులు వారి వాహనాలు రోడ్డు మీద పార్కింగ్ చేయటం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడమే కాకుండా యాక్సిడెంట్ కూడా జరిగే ప్రమాదం ఉన్నందున వాటిని తీసివేయడం జరిగిందన్నారు. వాహనదారులు తమ వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేయకూడదు అని, వాహనదారులు రాంగ్ రూట్‌లో వాహనాలను నడపకూడదు అని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.

రేపు భూభారతిపై రైతులకు అవగాహన సదస్సు

-పాల్గొననున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

ఈనెల 25న భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఘట్‌కేసర్ తహసీల్దార్ డిఎస్.రజని ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని డిఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం ఉదయం 10గంటలకు జరిగే భూబారతి చట్టం2025 అవగాహన సదస్సుకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు హాజరై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలోని అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తారని రైతులు పాల్గొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రజని సూచించారు.

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

-ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

కొడంగల్‌లో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

కొడంగల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

దుద్యాల మండలంలోని కురురుమళ్ళ గ్రామంలో దళితులు ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో దళితులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకుల పెత్తందారులు అడ్డుకొని అంబేద్కర్ చిత్రపటాన్ని చింపి అవమానించారని, అగ్రకుల పెత్తందారులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కొడంగల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు యు.రమేష్‌బాబు, కొత్తూరు చంద్రయ్య తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఆ గ్రామానికి చెందిన అగ్రకులస్థులు ఆ ర్యాలీని అడ్డుకోవడం జరిగిందన్నారు. అంతేగాక దళితులను కులం పేరుతో దూషించారని, ఇందుకుగాను ఈనెల 15న దుద్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై పట్టించుకోకపోవడంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18న పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి అగ్రకుల పెత్తందారులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మామీదనే దళితులు కేసులుపెదతారా అని అదేరోజు దళితులను గ్రామబహిష్కరణచేయడం జరిగిందన్నారు. దళితులపై కులవివక్ష పాటించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇప్పటికైనా అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టుచేయాలని లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్య క్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఎంఎస్ఎస్ నాయకులు చిన్నికృష్ణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు కొండా అశోక్, మల్కప్ప, చెవిటి శ్రీనివాస్, లక్ష్మణ్, శ్రీనివాస్, సంజీవ్, జోగు రమేష్, గణేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు షాబాద్‌కు జిల్లా కలెక్టర్ రాక

షాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

భూభారతిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం షాబాద్‌కు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వస్తున్నట్లు తహసీల్దార్ అన్వర్ తెలిపారు. షాబాద్ మండల కేంద్రంలోని స్టార్ గార్డెన్‌లో ఉదయం 9:30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, రైతులు, నాయకులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

పంచాయతీ కార్యదర్శికి వినతి

షాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలో గ్రామ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి రబియానుల్తానాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ రేషన్ సరుకులు పక్క గ్రామమైన నాగరకుంటలో ఇస్తున్నందున కిలోమీటర్ ప్రయాణించడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని, రేషన్ సరుకులు గ్రామంలోనే ఇచ్చే విధంగా చూడాలన్నారు. గ్రామంలో సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీ తదితర సమస్యలకు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయారు. కార్యక్రమంలో గ్రామస్థులు భాస్కర్, విజయ్, నర్సింహులు, శ్రీనివాస్, మారుతి, బాల్‌రాజ్, శివరాజ్, విఠల్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్న
ఉగ్రదాడి పహల్గాంలో శోకసముద్రం..

కొత్తూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల ఘటనలో 20మందికి పైగా దుర్మారణంచెందారు. ఎంతోమంది అమాయకపర్యాటకులు గాయాలపాలయ్యారు. వారికి ఆత్మశాంతి చేకూరాలని బుధవారం కొత్తూర్ మున్సిపాలిటీలో కొవ్వొత్తుల ర్యాలీ నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్ట్ వద్ద ఈ దాడి జరిగిందని ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈదాడికి తెగించారని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని, ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ శాంతిని ఆకాంక్షిస్తుంటే పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదులను ప్రేరేపించి శాంతికి భంగం వాటిల్లేలా దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. యావత్ భారతావని ఈదుశ్చర్యను రాజకీయాలకతీతంగా ఖండించాలని భారతమాత సేవకులు అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు.

ఉగ్రదాడి మృతులకు నివాళులు

ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

షాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం పిరికిపందల చర్యఅని అఖిలపక్షం నాయకులు అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి బుధవారం షాబాద్ చౌరస్తాలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ షాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ఐక్యతను దెబ్బతీసే వారిని కఠినంగా శిక్షి ంచాలని అన్నారు. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు తమ్మలి రవీందర్, కుమ్మరి చెన్నయ్య, కమ్మరి శ్రీను, బిజెపి మండల అధ్యక్షుడు మానయ్య, కిరణ్, రాపోలు నర్సింలు, బందయ్య, సత్యం, నర్సింలు, మాణిక్యం, అంజిరెడ్డి, లింగం, మల్లేష్, సాబీర్, రామచంద్రయ్య, సూర్య కిరణ్, రమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూసమస్యల శాశ్వతపరిష్కారానికి భూభారతి ఎంతగానో దోహదపడుతుందని జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన భూభారతి కొత్తఆర్ఓఆర్‌చట్టంపై బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండల తహసీల్దార్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వారి భూములవిషయమై వారిలోనెలకొన్న అభద్రతా భావాన్ని నిర్మూలించి భరోసాకల్పించేందుకే భూభారతి నూతనచట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధితభూములు, ఆర్ఓఆర్ మార్పులుచేర్పులు, సాదాబైనామాల వంటిసేవలు ఇకపై సులభతరంకానున్నట్టు కలెక్టర్ తెలిపారు. రైతుసమస్యలు పారదర్శకంగా సత్వరంగా పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం భూభారతి రూపొందించిందని అన్నారు. ఇకపై ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరగకుండా గ్రామాల్లోకే ప్రజల దగ్గరకు అధికారులువచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్,సాదాబైనమాలు, పాసుపుస్తకాలలోని సమస్యలు పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. భూభారతిచట్టంద్వారా గ్రామీణ ప్రజల భూసమస్యలు పరిష్కరించడం ద్వారా ఇంతకుముందు లబ్దిపొందనిరైతులకు రైతుబీమా, రైతుభరోసా, తదితర ప్రభుత్వపథకాలతో లబ్ది చేకూరుతుందని ఆదిశగా రెవె న్యూ యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతుల సమస్య ం తెలుసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేసి అధికారుల ం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి నూతనచట్టం భూభారతి పోర్టల్‌ద్వారా భూ సమస్యల పరిష్కారదిశగా రెవెన్యూ యంత్రాంగం పనిచేయనున్నట్టు కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలు దశలవారీగా మండల,డివిజన్,జిల్లా స్థాయిలో పరిష్కరించుకునేవిధంగా భూభారతిలో వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా వివిధ సమస్యలపై మండలప్రజల నుండి వినతిపత్రాలు జిల్లాకలెక్టర్ స్వీకరించారు.

ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేసిన కలెక్టర్...

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆరోగ్యకేంద్రంలో అందుతున్న వైద్యసేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆరోగ్యకేంద్రంలో అందించే సేవల వివరాలు వైద్యాధికారి హేమంత్‌ను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలాగా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారికిసూచించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరుగుతున్న మరమ్మతు పనులను జిల్లాకలెక్టర్ పరిశీలించారు. సత్వరమే పనులు పూర్తిచేసేలా తగుచర్యలు తీసు కోవాలని మండల అభివృద్ధి అధికారి వెంకన్న గౌడ్‌ను ఆదేశించారు.

కొడంగల్‌లో అవగాహన కార్యక్రమం...

కొడంగల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

బుధవారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామ రైతువేదికలో భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ రైతులకు తమభూముల విషయంలో ఉన్న అభద్రతాభావానికి తావులేకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూభారతి రూపొందించడం జరిగిందన్నారు. గ్రామీణప్రజల భూసమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతుబీమా, రైతు భరోసా, ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని, ఆ దిశగా రెవెన్యూ యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి నూతనచట్టం భూభారతి పోర్టల్‌ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం కొడంగల్ పట్టణ కేంద్రంలో నిర్మాణాలుచేపడుతున్న నూతన మున్సిపల్ కార్యాలయం, ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనాలు, ఇంటిగ్రేటెడ్‌పాఠశాల నిర్మాణపనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని ఇంజనీర్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ప్రజల నుంచి వినతిపత్రాలను కలెక్టర్ తీసుకున్నారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపిడిఓ ఉషశ్రీ, మండల వ్యవసాయ అధికారి తులసిలతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

భూభారతితోనే భూసమస్యలు పరిష్కారం

-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డిజిల్లాప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త: భూసమస్యలకు భూభారతిద్వారా పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతిపై నిర్వహించిన అవగాహన సదస్సులో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా హయాత్‌నగర్ ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహనసదస్సులో కలెక్టర్ సి.నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈకొత్తచట్టం ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరంలేదని తెలిపారు. గతంలో ఆర్ఓఆర్ అప్లేషన్‌చేసే అవకాశంలేదని, భూభారతిలో అప్లేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు. ఆర్డీవో ఇచ్చిన తీర్పుపై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డులజారీ, రైతులకు ఉచిత న్యాయసహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో అభ్యంతరాలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. అంతకుముందు సరూర్‌నగర్ మున్సిపల్ వార్డులో నిర్వహించిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సులో జిల్లా అదనపుకలెక్టర్ ప్రతిమాసింగ్ పాల్గొని రైతులకు భూభారతి చట్టంలోని కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈసదస్సులో కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, సరూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్‌రెడ్డి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలుకేంద్రాన్ని తనిఖీచేసిన అదనపుకలెక్టర్

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ బుధవారం బొమ్మరాజ్‌పేట మండలం ఏర్పుమర్ల గ్రామంలోని ఐకెపి వరి కొ నుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసేశారు. తనిఖీల్లో భాగంగా సెంటర్‌కి వచ్చిన ధాన్యము ను వెంటనే రైతులనుంచి కొ నుగోలుచేసి టాకింగ్‌చేసినవిధంగా రైస్‌మిల్లులకు ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంట్ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలో 128 వరి కొనుగోలుకేంద్రాల ం ఏర్పాటుచేసినట్లు తెలపడం జరిగింది. ఇప్పుడే కోతలు మొదలైనట్లుగా తెలుపుతూ పూర్తిస్థాయిలో నెలాఖరుకల్లా అన్ని కొ నుగోలు కేంద్రాల్లో ధాన్యం వస్తుందని తెలియజేశారు. గౌరారం గ్రామంలోని శ్రీసాయి రైస్‌ఇండస్ట్రీస్‌ని కూడా తనిఖీ చేశారు. సంబంధిత రైస్‌మిల్‌ని కూడా వెంటనే సిఎంఆర్ ధాన్యం ప్రభుత్వమునకు చెల్లించాలని ఆదేశించారు. అంతేకాకుండా బ్యాంక్ గ్యారంటీ కూడా ఇవ్వాలని రైసు మిల్లర్స్‌కి తెలియజేయడం జరిగింది. ఈ తనిఖీలలో డిఎస్ఓ వి.మోహన్‌బాబు, డిఎం డి.మోహన్‌కృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

తనిఖీ నిర్వహిస్తున్న అదనపుకలెక్టర్ లింగ్యానాయక్

ఫార్మాసిటీ పేరుతో భూములు లాక్కొంటున్నారు

ఫార్మాసిటీ వర్యటనలో ప్రజాసంఘాల ప్రతినిధులు

యాచారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

యాచారం మండలపరిధిలోని తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో ఫార్మసిటీ భూబాధితుల తరపున ప్రజా సంఘాల ప్రతినిధులు ఫార్మాసిటీ గ్రామాల్లో పర్యటించి ఇక్కడ జరిగుతున్న విషయాలు తెలుసుకునేందుకు నిజ నిర్ధారణ కమిటీగా బుధవారం పర్యటించారు. ఇక్కడ పంట పొలాలు, ఊర్లు, వ్యవసాయం చూసారు. రైతులతో, రైతు కూలీలతో మాట్లాడి ఇక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. కోర్టు ఆర్డర్‌కి వ్యతిరేకంగా ఫెన్సింగ్‌వేసిన ప్రాంతాలు సందర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, ఇంత సుభిక్షమైన ప్రాంతంలో ఏదోపేరు చెప్పి కంపెనీలు తెస్తాం అంటూ ప్రజల భూములు లాక్కుని వారిని రోడ్డున పడేయటం అన్యాయం అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ అసలు ఇది అభివృద్ధి ఎలా అవుతుంది అని ప్రశ్నించారు. డాక్టర్ వనమాల మాట్లాడుతూ. పటాన్చెరు కాన్సర్‌మయం అయ్యింది, ఇక్కడ ఇంతస్వచ్ఛమైన వాతావరణంలో బ్రతుకుతున్న వారిని కాలుష్య కంపెనీలు పెట్టడం దారుణం అన్నారు. అడ్వకేట్ సాజిద్ మాట్లాడుతూ.. ఒక పక్క రాజ్యాంగాన్ని రక్షిస్తాం అని రాహుల్‌గాంధీ అంటున్నారు, రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగవిరుద్ధంగా కోర్టు ఆర్డర్లని ధిక్కరిస్తూ భూములకి ఫెన్సింగ్‌వేయిస్తున్నారని ఆరోపించారు. ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మీరా సంఘమిత్ర మాట్లాడుతూ.. 2013 భూసేకరణ చట్టం తెచ్చింది కాంగ్రెస్‌పార్టీనే. మరి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తిరిగి ఆ చట్టం తేవటం చాలా తేలిక. అది వారి చేతిలో పని. కానీ ఆలా చెయ్యకుండా, ఇదివరకు ఫార్మా కోసం తీసుకున్న భూములు ఫ్యూచర్ సిటీకి మార్చటం చట్టవ్యతిరేకం అన్నారు. ప్రజలకి పూర్తి వివరాలు ఇవ్వకుండా, భయపెట్టి భూములు లాక్కుని, భూసేకరణ జరిగిపోయింది అనటం కరెక్ట్ కాదు. ఇది అసలు నిజమైన భూసేకరణ కాదు అని అన్నారు. ఉస్మాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలని ఇట్లా మోసం చెయ్యటం తగదని, వారు ప్రజలకి న్యాయం చెయ్యాలని, వెంటనే ఫ్యూచర్‌సిటీ ప్రతిపాదన విరమించుకుని, భూసేకరణ రద్దుచెయ్యాలని కోరారు. కార్యక్రమంలో అడ్వకేట్ సాజీద్, అశోక్, కొండల్‌రెడ్డి, రవీంద్ర, ఉస్మాన్, నరసింహ, జ్యోతి, శ్రీదేవి ప్రొఫెసర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌కింద పడి వ్యక్తి మృతి

షాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ గ్రామానికి చెందిన మలగాల రాజు(32) రుద్రారం గ్రామంలో మట్టిని ట్రాక్టర్‌లో తరలిస్తుండగా ట్రాక్టర్ ముందు టైరు ఊడిపోవడంతో ట్రాక్టర్ పైనుంచి కిందికి దూకాడు. అదుపుతప్పిన డాక్టర్ అతనిపైనుండే వెళ్లడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య బాలమని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ సిబ్బందిపై దాడి..నిందితుడి రిమాండ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

విద్యుత్ బిల్లు చెల్లించాలని కోరగా సిబ్బందిపై దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ నర్సింహ్మ తెలిపారు. ఘట్‌కేసర్ విద్యుత్‌ఉపకేంద్రంలో ఏఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ వినోద్‌కుమార్ (28) విద్యుత్ సిబ్బంది (మీటర్ రీడర్లు) గోరకంటి లక్ష్మణ్, మేడారి పవన్‌కళ్యాణ్ (అసిస్టెంట్ లైన్ మ్యాన్)లతో కలిసి గత జనవరి 31న ఘట్‌కేసర్ బుగ్గానగర్‌లో విద్యుత్ బిల్లులు వసూలు చేసేందుకు మధుగని గోపాల్‌కృష్ణ ఇంటికి వెళ్లి బిల్లు చెల్లించాలనికోరగా గోపాల్‌కృష్ణ బిల్లు చెల్లించను ఏమైనా చేసుకొండి ఇటువైపువస్తే చంపేస్తానని వారిని బెదిరించారు. ఎఎల్ఎం పవన్‌కళ్యాణ్ తన మొబైల్‌ఫోన్ ద్వారా గోపాలకృష్ణ ప్రవర్తనను రికార్డ్ చేయడానికి ప్రయత్నించగా బలవంతంగా ఫోన్ లాక్కొని నేలపై పడేసి వారిపై చేతులతో దాడిచేసి కొట్టాడు. దీంతో ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణజరిపి నిందితుడు గోపాలకృష్ణను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ నర్సింహ్మ తెలిపారు.

అక్రమంగా సుద్ధ తవ్వకాలు

-జరిపిన వ్యక్తులపై కేసునమోదు

పెద్దేముల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

అక్రమంగా సుద్ధ తవ్వకాలు జరిపిన వ్యక్తులపై పోలీసులు కేసునమోదు చేశారు. పెద్దేముల్ హెడ్‌కానిస్టేబుల్ రమేష్ తెలిపినవివరాల ప్రకారం, పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన బిచ్చిరెడ్డి, రుద్రారం గ్రామానికి చెందిన పి.లక్ష్మారెడ్డికి సంబంధించిన తింసాన్‌పల్లిగ్రామ శివారులోని సర్వే నెంబర్ 14లో ఎకరము 1-20 గుంటల భూమిలో పెద్దేముల్ గ్రామానికి చెందిన చాకలి క్రిష్ణ, ఇతర వ్యక్తులు అక్రమంగా సుద్ద తవ్వకాలు జరిపారని పి.లక్ష్మారెడ్డి కుమారుడు పి.మహిపాల్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు అక్రమంగా సుద్ద తవ్వకాలు జరిపిన క్రిష్ణ ఇతర వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు వారు తెలిపారు.

యుపిలో అరెస్టు అయిన అఘోరీమాత

-నార్సింగికి తరలింపు, నార్సింగి ఎసిపి ఆఫీస్‌లో 5గంటల విచారణ

శంకర్‌పల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

రెండు రాష్ట్రాల

ఎంఐఎం విజయం లాంఛనమే..!

- ముగిసిన లోకల్‌బాడీ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్
- ఓటేసిన బిజెపి,ఎంఐఎం,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు
- మొత్తం 112 ఓట్లలో 88 ఓట్లు పోలింగ్
- గెలుపుకు కావాల్సిది 45...ఎంఐఎంకి 50పైచిలుకు ఓట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త: హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యుల కోసం వేర్వేరుగా ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ బూత్ లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈఎన్నికల్లో బిఆర్ఎస్ సభ్యులు పోలింగ్‌కు దూరంగా ఉండగా బిజెపి,ఎంఐఎం,కాంగ్రెస్ సభ్యులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 112 మంది ఓటర్లు ఉంటే 88ఓట్లు పోలయ్యాయి. దీంతో ఇందులో సగానికంటే ఒకటి ఎక్కువచ్చిన వారిని విజేతగా ప్రకటించనున్నారు. పోలైన ఓట్లలో అత్యధికంగా 50 మంది ఓటర్లు ఎంఐఎం పార్టీకి చెందిన వారే ఉండగా, వీరంతా మూకుమ్మడిగా కలిసి రెండు బూత్ లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన 24 మంది ఓటర్లు పోలింగ్‌కు దూరంగా ఉండగా..కాంగ్రెస్‌కు చెందిన 14మంది, బిజెపి నుంచి 24మంది సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే పోలైన ఓట్లలో సగం కంటే ఎక్కువ అంటే దాదాపు 50 పై చిలుకు ఓట్లు మజ్లీస్ పార్టీకి అనుకూలంగా ఉండటంతో ఈఎలక్షన్‌లో ఎంఐఎం విజయం లాంఛనమేనని తేలిపోయింది.

పోలింగ్ సాగిందిలా...

ఉదయం ఎనిమిది గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బూత్ నెంబర్1లో తన ఓటుహక్కు వినియోగించుకున్నారు.అలాగే ఎంపిలు ఈటెల రాజేందర్, డా. కే. లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత ఎంఐఎం హైదరాబాద్ ఎంపీ అసదుద్దిన్ ఓవైసీ ఎమ్మెల్యేలు అక్బరుద్దిన్ ఓవైసీ, మాజీద్ హుస్సేన్, కౌసర్ మోహియుద్దిన్, ముంతాజ్ ఖాన్, మిరాజ్ జాఫర్ హుస్సేన్, మహ్మద్ ముబిన్, అహ్మద్ బిలాలాలు ఒకే సారి వరుసగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రస్తుత లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్ లతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే తెలంగాణ జన సమితి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఓటు వేశారు. మధ్యాహ్నం కల్లా ఎంఐఎం పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఈస్థానానికి బీజేపీ అభ్యర్థిని బరిలో నిలిపినపుడు విముఖంగా మాట్లాడిన గోషామహాల్ బీజేపీ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ సైతం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఓటింగ్ కు దూరంగా ఉన్నా.. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వస్తున్నారంటూ ప్రచారం జరిగింది. ఆతర్వాత ఎవరూ రాకపోవడంతో మొత్తం 88ఓట్లు పోలైనట్లు అధికారులు ప్రకటించారు. జీహెచ్ఎంసీ పాలక మండలిలో అత్యధికంగా 50 ఓట్ల వరకు ఎంఐఎం పార్టీకి చెందిన ఓట్లు పోల్ కావటంతో మజ్లీస్ పార్టీ అభ్యర్థికి విజయం పట్ల కాన్ఫిడెన్స్ పెరిగింది.

కాంగ్రెస్-బిఆర్ఎస్ నాటకాలు బయటపడ్డాయి

: బిజెపి అభ్యర్థి గౌతంరావు

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ నాటకాలు బయటపడ్డాయని బిజెపి అభ్యర్థి గౌతంరావు విమర్శించారు. పోలింగ్ ముగిసిన అనంతరం మాజీ ఎంఎల్‌సి రాంచందర్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ " బీఆర్ఎస్ ఎన్నికలను బహిష్కరించి పరోక్షంగా ఎంఐఎంకి మద్దతిచ్చింది. అలాగే అధికార కాంగ్రెస్ మజ్లిస్‌కు మద్దతు తెలిపి ఎంఐఎంకు తొత్తుగా మారింది. హైదరాబాద్ రాబోయే రోజుల్లో ప్రశాంతంగా ఉండాలంటే నగర ప్రజలకు బీజేపీకి మద్దతుగా ఉండాలి ఈ ఎన్నికల్లో మా పార్టీ సభ్యులంతా మద్దతు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు మాకు ఓటు వేశారు 25న జరిగే కౌంటింగ్‌లో నేను గెలుస్తాను "అని గౌతంరావు పేర్కొన్నారు.

రసరమ్యం రమణీయం విదూషీ స్వప్నసుందరి అభినయం

నాంపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : శృతి లయబద్ధమైన అద్భుత నాట్య విన్యాసం, రమణీయంగా రసర మ్యంగా ప్రఖ్యాత నాట్యాచారిణి పద్మభూషణ్ విదుషీ స్వప్నసుందరి వివిధ అంశాల నేత్రపర్వ నృత్య ప్రదర్శనకు నవ్యనాటక సమితి నిర్వహణలో తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రా మానుజరావు కళామందిరం వేదికైంది. ఈమేరకు ఆమె లాస్యలలిక అభినయ ప్రధాన నృత్యప్రదర్శన వీక్షకులను ఆద్యంతం రక్తికట్టించి ఎంతగానో అలరించింది. స్వప్న సుందరి ముందుగా పుష్పాంజలి అంశంతో తన నాట్యప్రదర్శనను ఆరంభించి పలువురు వాగ్గేయకా రుల తెలుగు రచనలను నాట్యప్రదర్శనతో మెప్పించారు. ముఖ్యంగా క్షేత్రయ్య పదం, సహాజీ పదం, స్వాతి తిరునాల్ జావళి, వల్లభాచార్య కవి మధురాష్టకం వంటి అద్భు త హావభావాలతో నర్తించి ప్రతీఒక్కరినీ రంజింపజేశారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథులుగా విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆర్.వి.చంద్రవదన్, తెలంగాణ రాష్ట్ర ఖజానా లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర, దేవాదాయశాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణి, సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, నృత్యగురువు సుధామాల, బాలాజీశర్మ తదితరులు విదుషీ స్వప్నసుందరిని ఘనంగా సత్కరించి ఎంత గానో అభినందించి ప్రసంగించారు. యువకళాకారులకు స్ఫూర్తిదాయకమం స్వప్నసుం దరి నృత్యప్రదర్శనని, అభినయం నాట్యానికి ఎంతో ముఖ్యమని, నృత్యప్రదర్శన రక్తిక ట్టాలంటే అభినయమే కీలకమని చంద్రవదన్ అన్నారు. నాట్యగురువులు ఇందిరాహేమ, మధుమతి కులకర్ణి, లక్ష్మీమానస, మాధవీమాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

నాచారం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : నాచారం రవీంద్ర నగర్ లోని సాయిబాబా దేవాలయంలో నూత నంగాఏర్పాటు చేసిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆ ర్ స్థానిక కార్పొరేటర్ శాంతి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా నవగ్రహాల ప్రతిష్ట ప్రతిష్ట కార్య క్రమానికి వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ సందడి..!

-ఉగ్రదాడి బాధితులకు నివాళి -మ్యాచ్‌లో నో చీర్ లీడర్స్

ఉప్పల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్ తో స్టేడియం బయట కోలాహలం నెలకొంది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్, ముంబయి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ కోసం సాయంత్రం 4 గంటల నుంచే వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు స్టేడియం లోపలికి రావడం ప్రారంభించారు. రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభ సమయానికి ప్రేక్షకులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి గంట తర్వాత పూర్తిస్థాయిలో నిండిపోయింది. స్టేడియం లోపల మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయగా, స్టేడియంలోకి వచ్చే దారులను పోలీసులు మూసివేసి టిక్కెట్లు ఉన్న వారినే లోపలికి అనుమతించారు. క్రీడాకారులు పెవిలియన్‌కు వచ్చే సమయంలో ఫోటోలు తీసేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు. క్రికెట్ మ్యాచ్, శ్రీరామ నవమి సందర్భంగా పోలీసులు పట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఐపిఎల్ మ్యాచ్‌తో ఉప్పల్‌లో సందడి : ఐపిఎల్ మ్యాచ్ చూసేందుకు ప్రేక్షకులు అధికంగా తరలిరావడంతో గ్యాలరీలు నిండిపోయాయి. అధికశాతం మంది కాంప్లమెంటరీ పాసుల కోసమే తంటాలు పడ్డారు. కేవలం తక్కువ రేటు ఉన్న టిక్కెట్లకు మాత్రమే డిమాండ్ ఉండగా, అధిక రేట్లు ఉన్న టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపలేదు. అదే విధంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కాంప్లమెంటరీ పాసులు పొంది తమ బందువులు, అనుయాయులకు ఇచ్చారు. మరోవైపు పోలీసులు, ఇతర అధికారులు మధ్యాహ్నం నుంచే బందోబస్తులో ఉండడంతో రాత్రి వరకు నిరసించి పోయారు.

ఉగ్రదాడి బాధితులకు నివాళి : పహల్గాంలో ఉగ్రదాడిలో మృతి చెందిన బాధితులకు క్రీడాకారులు నివాళిఅర్పించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందే స్టేడియంలో నివాళులు అర్పించారు. స్టేడియంలో ప్రేక్షకులు సైతం ఉగ్ర బాధితులకు మౌనం పాటించి నివాళులు అర్పించారు. క్రీడాకారులు నల్ల బ్యాడ్జీలు ధరించి బరిలోకి దిగారు. కాగా ఈ సంఘటనపై సన్‌రైజర్స్ యజమాన్యం కూడా స్పందిచింది. పహల్గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసినట్లు ప్రకటించారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని సూచించారు

రోబోటిక్ పరికరంతో మురుగుకు చెక్

-సీవర్ క్రోక్ పనితీరును పరిశీలించిన హైడ్రా, జిహెచ్ఎంసి కమిషనర్లు

సచివాలయం ముందున్న డ్రైన్‌లో సీవర్‌క్రోక్ పనితీరు పరిశీలిస్తున్న కమిషనర్లు రంగనాథ్, ఇలంబర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త: మురుగు నీటి పైపు లైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించే సీవర్ క్రోక్ రోబోటిక్ పరికరం పనితీరును హైడ్రా, జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్ , ఇలంబర్తి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోబోటిక్, వాటర్‌జెట్ శక్తితో నడిచే ఈ పరికరం సిల్ట్‌ను తొలగించే విధానాన్ని గమనించారు. సచివాలయం ముందు ఉన్న డ్రైన్లలో ప్రయోగాత్మకంగా పరీక్షించారు. మురుగు, వరద నీరు పొంగి రహదారులను ముంచెత్తడం నగరంలో సర్వ సాధారణమైన పరిస్థితుల్లో సీవర్ క్రోక్ ఎంతవరకు ఉపయోగపడుతుందనేది ఇరువురు కమిషనర్లు పరిశీలించారు. వాటర్ జెట్‌తో టర్బైన్‌ను తిప్పడంతో ముందుకు వెళ్లి బ్లేడ్ల సాయంతో చెత్తను తొలగించే విధానం, మ్యాన్‌హోల్‌లో మనుషులు దిగాల్సిన పని లేకుండా చెత్తను తొలగించే తీరును పరిశీలించారు. మురుగు ముప్పున్న ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని అక్కడ ఈ విధానాన్ని అమలు చేయాలని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు.

జపాన్ పర్యటనను పూర్తి చేసుకొని నగరానికి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్,తదితరులు శాలువా కప్పి స్వాగతిస్తున్న దృశ్యం

బట్టతలకు మందు ప్రచారం - తరలివచ్చిన ప్రజలు

బట్టతలపై జుట్టు మొలిపిస్తామని ప్రచారం చేయడంతో బారులు తీరిన స్థానికులు దృశ్యం.

ఉప్పల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : బట్టతలపై జుట్టు మొలిపిస్తామని ఒక సంస్థ నిర్వహకులు ప్రచారం చేయడంతో రామంతాపూర్ భగాయత్‌కు భారీ ఎత్తున స్థానికులు తరలివచ్చారు. పాతబస్తీలో ఇటీవల బట్టతలకు మందు రాయడంతో మందు వికటించి పలువురు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇది మరిచిపోక ముందు బుధవారం రామంతాపూర్ భగాయత్‌లో సూర్యపేట జిల్లా రాజానాయక్ తండాకు చెందిన హరీష్ అనే వ్యక్తి బుధవారం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరి వద్ద నుంచి షాంపు కోసం 300, ఇతర వస్తువులకు రూ.700 వసూలు చేసినట్లు స్థానికులు తెలిపారు. ఒక్కొక్కరి వద్ద నుంచి సుమారు వెయ్యి వసూలు చేసినట్లు తెలిపారు. శాస్త్రీయంగా దీనికి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో కొందరు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి నిర్వహకుడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిని స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు. శాస్త్రీయంగా అనుమతి లేని వాటిని నమ్మవద్దని పోలీసులు సూచించారు.

బతుకమ్మ కుంటలోనే బతుకమ్మ ఉత్సవాలు

-అభివృద్ధి పనులను ప్రారంభించిన హైడ్రా కమిషనర్

చెరువు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త: వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. బతుకమ్మ కుంటలు సంబంధించిన కోర్టు వివాదం పరిష్కారమయ్యిందన్న ఆయన బుధవారం అంబర్ పేటలోని బతుక మ్మ కుంటను సందర్శించారు. స్థానికుల సమక్షంలో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేద మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి, సుందరీకరణ పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ చెరువును పునరుద్ధరిస్తే పరిసరాలన్నీ ఆహ్లాదకరంగా మారుతాయని పనులకు సహకరించాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్దయెత్తున హాజరై అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని స్థానికులు కమిషనర్‌కు హామీ ఇచ్చారు.

మైనర్ల డ్రైవింగ్‌లపై 1275 కేసులు...35వాహనాల రిజిస్ట్రేషన్లు రద్దు

హైదరాబాద్,ఏప్రిల్23,పభ్రాతవార్తః మైనర్ల డ్రైవింగ్‌లపై నగర ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝూలిపిస్తుంది. ఈ నెల మొదటి వారంలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో 1275 కేసులు నమోదు చేసినట్లు బుధవారం నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్‌డేవిస్ తెలిపారు. నగర పరిధిలో తనిఖీలు చేపట్టి మైనర్ల డ్రైవింగ్‌లను కట్టడి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. 35 వాహనాల రిజిస్ట్రేషన్లను ఏడాదిపాటు రద్దు చేశామని పేర్కొన్నారు. పిల్లలకు బైక్ లు, కార్లను ఇవ్వడాన్ని మానుకోవాలని ఆయన సూచించారు. కనీస అవగాహన లేని వయస్సులో వాహనాలను ఇస్తే ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని వెల్లడించారు. 25ఏళ్ల వయస్సు ఉన్న వారే డ్రైవింగ్ లైసన్స్‌కు అర్హులన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ..

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

తాళం వేసిన ఇంట్లో పట్ట పగలే చోరి జరిగిన సంఘటన పేట్ బషీరబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాయత్రి నగర్‌లోని ఫ్లాట్ నెంబర్ 401లో కెవి రాజ్ నివాసం ఉంటున్నాడు. ఎప్పటిలాగే ఈ నెల 21వ తేదీ ఉదయం సుమారు 7.30 గంటలకు తను ఉంటున్న ఫ్లాట్‌కు తాళం వేసుకుని ఆఫీస్‌కు వెళ్ళిపోయాడు. తిరిగి రాత్రి 8.30 గంటలకు ఇంటికి వచచినచ చూడగా ఇంటికి వేసిన తాళం విరిగిపోయి ఉంది. లోపలికి వెళ్ళి చూడగా లాకర్ ఓపెన్ చేసి ఉంది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి సఉుమారు 21 తులాలు బంగారాన్ని దొంగతనం చేసినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

హబ్సిగూడ నాచారం రోడ్డు వెడల్పు చేయించాలని కేంద్ర మంత్రికి వినతి

కేంద్ర మంత్రికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : హబ్సిగూడ నుంచి నాచారం వెళ్లేరోడ్డు ప్రారంభంలో ఉన్న ఐఐసీటీ రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు వెడల్పు చేయించి ప్రజలకు ఇబ్బందులు తలెత్త కుంటా చూడాలని బుధవారం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు ఎమ్మెల్యే బిఎల్ఆర్, స్థానిక కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌తో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నాచారం ప్రధాన రహదారిలో ఐఐసిటి ఇన్స్టిట్యూట్ క్వాటర్స్ వద్ద ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని వారు కోరారు. నాచారంలో పలు స్కూల్స్ ఉండడం, చర్లపల్లి కొత్త రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి కూడా ఇదే కావడం వల్ల నిత్యం ఈ ప్రధాన రహదారిపై వేలది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారని, ఎన్ఎఫ్‌సి, ఈసీఐఎల్ కంపెనీలకు వెళ్లేవారు కూడా ఇదే దారి గుండా వెళుతుంటారని ఐఐసీఎల్, బిపిసిఎల్ కంపెనీల అనేక పెట్రోల్ డీజిల్ ట్యాంకర్లు ఇదే దారి గుండా వెళ్తుంటారని తెలియజేశారు. దీంతో హబ్సిగూడ నుంచి నాచారం వెళ్లే వారికి ఐఐసిటి కాంపౌండ్ వాల్ ప్రారంభమయ్యే వరకు సునాయాసంగా వచ్చిన ఐఐసిటి కాంపౌండ్ వాల్ నుండి హబ్సిగూడ వరకు వెళ్లడానికి కనీసం 15 నిమిషాలు పడుతుందని తెలిపారు. ఈ సమస్య పై కేంద్ర మంత్రి తప్పకుండా రోడ్డు వెడల్పుకు సహకరిస్తామని హామీ ఇస్తామని హామి ఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త: తెలంగాణలోని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడవ రోజు కొనసాగింది. యూనివర్సిటీ ప్రాంగణంలోని అంబెడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. పలువురు రెగ్యులర్ అధ్యాపకులు, అధ్యాపకేతర సంఘాల నాయకులూ సంఘీభావం తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన చలో ఉస్మానియా కార్యక్రమానికి కూడా అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి పలువురు కాంట్రాక్టు అధ్యాపకులు తరలివెళ్లి మద్దతు పలికారు. అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘము అధ్యక్షుడు డా.కె. అవినాష్, ప్రధాన కార్యదర్శి డా.ఎం.కిషోర్ మాట్లాడుతూ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని, ఆలోపు యూజీసీ పేస్కేల్ ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సలహాదారులు డా. కాసం విజయ్, ఉపాధ్యక్షులు కె. ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి డా. పి. రాధాకృష్ణ, కోశాధికారి డా. వై. కుమార్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు డా. మఖ్దూం మోయుదుద్దిన్, డా. నాగిళ్ల రామకృష్ణ, కాంట్రాక్టు అధ్యాపకులు డా.విజయ ఉషశ్రీ , డా. సిద్ధాంతి అరుణ, డి. శ్రీవేణి, నర్సయ్య భట్టు, డా.కురుమేటి దయాకర్,బి. రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మేలో పాల్గొన్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులు, సహకరించిన నలుగురు అరెస్టు

మలక్ పేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: తప్పుడు నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించుకుని మలక్ పేట సలీం నగర్ లో అక్రమంగా నివాసముంటున్న ఇద్దరు బంగ్లా దేశీయులను, వారికి సహకరించిన మరో నలుగురిని సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, మలక్ పేట పోలీసులతో కలిసి అరెస్టు చేశారు. ఎస్సై సురేష్ కథనం ప్రకారం తప్పుడు నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించుకుని మూసారాంబాగ్ డివిజన్ లోని సలీంనగర్ లో ఇద్దరు బంగ్లాదేశీయులు అక్రమంగా నివాసముంటున్నారన్న విశ్వనీయ సమాచారాన్ని అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మలక్ పేట పోలీసులతో కలిసి మంగళవారం సలీం నగర్ లోని ఇంటిపై దాడులు నిర్వహించి ఇద్దరు బంగ్లాదేశీయులను అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ మీర్ పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ హసిబుల్ (23) జోవాన్ చౌదరి పేరుతో, బంగ్లాదేశ్ జెస్సోర్ జిల్లా బెనాపోల్ గ్రామానికి చెందిన రోహన్ సాహ (21) అలియాస్ రోహన్ ల పేర్లతో దేశంలోకి అక్రమంగా చొరబడి మూసారాంబాగ్ డివిజన్ లోని సలీం నగర్ లో నివాసం ఉంటున్నారు. బంగ్లాదేశ్ లోనే తప్పుడు ఆధార్ కార్డులను సృష్టించుకున్న వీరు, ఇక్కడకు వచ్చిన తర్వాత నల్గొండ చౌరస్తాలోని స్మోక్ అండ్ పాన్ షాప్ నిర్వాహకుడు, అక్బర్ బాగ్ కు చెందిన మహమ్మద్ ముఖీద్(39) ను కలిశారు. తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని ఇప్పించాలని కోరారు. దాంతో అతడు కాలాడేరా ప్రాంతానికి చెందిన డి ఆర్ పి ఆపరేటర్ తేమూర సాయికిరణ్(50) కు విషయాన్ని చెప్పగా అతడు, చంచల్ గూడ డైమండ్ హోటల్ ప్రాంతానికి చెందిన బ్రోకర్(ఆధార్ కార్డు, పాన్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించే బ్రోకర్) గడ్డమీద రజినీకాంత్(46), నార్సింగ్ మున్సిపాలిటీలో శానిటేషన్ విభాగంలో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న దుడ్డు సుధీర్ కుమార్ (27)సహాయంతో తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించుకొని ఏడాదిన్నర కాలంగా అక్రమంగా నివాసం ఉంటూ లేబర్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం ఉదయం మలక్ పేట పోలీసుల సహాయంతో దాడు లు నిర్వహించిన సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇద్దరు బంగ్లాదేశీ యుల తోపాటు వారికి తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి ఇచ్చిన మరో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుంచి ఫేక్ ఆధార్ కార్డులు, ఒక సెల్ ఫోన్, ల్యాప్ టాప్ ను స్వాధీనం చేసుకున్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

రజతోత్సవ సభను జయప్రదం చేయండి

కొమురవెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పార్టీ సీనియర్‌నాయకులు ఏర్పుల మహేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే సభకు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి విభాగం, యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమైందని, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు ఈ సభలో తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాండ శ్రీధర్, గొట్టె రవి, వెంకటేష్, వారట్‌బాబు, మహేందర్ యాదవ్, లింగంపల్లి అజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఈవో

మండల విద్యాశాఖ అధికారిని సత్కరిస్తున్న దృశ్యం

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాశాఖ అధికారి బండారి మనీల అన్నారు. బుధవారం మండలంలోని వంగ రామయ్యపల్లి గ్రామ పరిధిలోని పుల్‌నాయక్‌తండా ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. అనంతరం ఎంఈవో మనీల మాట్లాడుతూ గ్రామంలో పనిచేసే ఉపాధ్యయులతో పాటు వారికి సహకరిస్తున్న గ్రామస్థులను ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు శివ కుమార్ మాట్లాడుతూ తల్లితండ్రులు పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తూ ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ పాఠశాలలకు పంపించి వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలన్నారు. అనంతరం ఎంఈవోను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వెంటకరామిరెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్, సంపత్, తిరుపతి, రమేష్, శ్రీనివాస్, స్వామి, రవి, శంకర్, దేవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు ఉపయోగపడాలి : ఎంఈవో

పదవి విరమణ పొందిన వెంకటరామిరెడ్డిని సత్కరిస్తున్న ఎంఈవో

అక్కన్నపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : ప్రతి ఉద్యోగి పదవీ విరమణ అనంతరం సమాజ సేవకు ఉపయోగపడాలని అక్కన్నపేట మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రంగానాయక్ అన్నారు. బుధవారం గౌరవెల్లి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుడు ఎడబోయిన వెంకటరామిరెడ్డి పధవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి, రామవరం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లింగాల శైలజ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సిద్ధిపేట ప్రభాతవార్త ప్రతినిధి

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సిద్ధిపేట మున్సిపల్ పదవవార్డు కౌన్సిలర్ బింగి బాలలక్ష్మి అన్నారు. బుధవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వప్న ఆధ్వర్యంలో ఇంద్రనగర్ సెక్టార్ పరిధిలో నిర్వహించిన పోషన్ పక్వాడలో కౌన్సిలర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదుసంవత్సరాల లోపు పిల్లలను కచ్చితంగా తల్లితండ్రులు అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలన్నారు.అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వప్న మాట్లాడుతూ గర్భం దాల్చిన ప్రతీ మహిళ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుని అక్కడ అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు.అనంతరం పిల్లలకు అన్నప్రసాన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి,ఏఎన్ఎం జలజతో పాటు తదితరులు ఉన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిఎం సహాయనిధి పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇన్‌చార్జీ పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామానికి చెందిన మల్లారెడ్డికి వైద్య ఆరోగ్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ నుండి రూ.60వేల మంజూరైన చెక్కును క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు హరికృష్ణ అందజేశారు. కార్యక్రమంలో డిసిసి మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, నాయకులు దాస అంజన్న, బంక చిరంజీవి, మల్లేశం ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలి : డిఇవో

కొండాపాక, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేగా పేపెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఒ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిదడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల సహకరం అవసరమన్నారు. ప్రతి నెల పాఠశాలల్లో నిర్వహించే తల్లిదండ్రుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలని సూచించారు. 6,7,8,,9 తరగతులు పూర్తిచేసి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఆయన అభినందనపత్రాలను అందించారు. పాఠశాల డయాస్ సుందరీకరణకు రూ॥ 2 లక్షలను డొనేట్ చేస్తున్న అంగ్ల ఉపాధ్యాయురాలు కిరణ్మయిని డిఈఒ అభినందించారు. సమావేశం హెచ్ఎం లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు పలువురిని అలరింపజేశాయి. కార్యక్రమంలో ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి, సిఎంఒ రంగనాథ స్వామి, హస్టల్ వార్డెన్ రాజు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యాదగిరి, ఎఎపిసి చైర్మన్ దీప, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఈఒ శ్రీనివాస్‌రెడ్డి

భూసమస్యల పరిష్కారానికి కీలకం భూభారతి చట్టం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

వెల్దుర్తి, ఏప్రిల్ 23,ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలోని రైతువేదికలో బుధవారం కలెక్టర్ రాహుల్‌రాజ్‌తోపాటు తుప్రాన్ ఆర్‌డిఓ జయ చంద్రారెడ్డి, తహసీల్దార్ జ్యోతి రైతులకు భూభారతి చట్టంపై ఆవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూభారతి చట్టంపై చేసిన సందేశం రైతులకు వినిపించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కరించడానికే భూ భారతి చట్టం రూపొందించారన్నారు. ఎంతోమంది మేధావులు అధికారులు భూభారతి చట్టానికి రూప కల్పన చేశారని భూ పరిపాలన వ్యవస్థ అనేక దశలో అభివృద్ధి చెందిందని గతంలో కొన్ని చట్టాలు.. సర్వేలు. పట్టాదారు పాస్ బుక్కులు. ఆర్ ఓ ఆర్ వంటి చర్యలను గుర్తు చేశారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారత చట్టం ద్వారా పరిష్కారం లభించడం జరుగుతుందన్నారు. గతంలో ధరణి ద్వారా భూ సమస్యలపై జిల్లా టాప్ 5 లో ఉండగా భూభారతి చట్టంతో ప్రక్రియ త్వరగా పూర్తవుతాయన్నారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మోడల్స్ పొందు పరిచారని, ప్రస్తుతం భూభారతిలో ఆరు మోడల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ చేసుకోవడానికి వీలు కల్పించింది చెప్పారు. భూభారతి లో తహసీల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యను పరిష్కరించే వెసులుబాటు కల్పించడం జరుగుతుందన్నారు చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పులు సవరణలు, అవకాశం కల్పించబడినవని రిజిస్ట్రేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు భూముల విస్తీర్ణం మార్పులు చేరుకులకు అవకాశం ఉందని ఆయన రైతులకు వివరించారు. వారసత్వంగా వస్తున్న యజమానుల పేరు మార్పులు చేసుకోవచ్చని పెండింగ్లో ఉన్న సాదా బైనమా పరిష్కారం కోసం భూభారత చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని అన్నారు ఈ దరఖాస్తులపై తైసిల్దార్ 30 రోజుల్లో గా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని గడువు తర్వాత ఆటోమేటిక్‌గా మోటివేషన్ జరుగుతుందని ఆయన తెలిపారు మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ కార్డు సంఖ్య కేటాయిస్తారని దీని ద్వారా భూ ఆక్రమణకు అవకాశం ఉండదని అన్నారు. గ్రామస్థాయిలోని సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.

నీలం మధును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-నీలం మధు

గజ్వేల్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణానికి చెందిన గుంటుకు మహేష్ నివాసంకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన బాగుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశారని, తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సాహసోపేత నిర్ణయం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తిరిగి అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇల్లులేని నిరుపేదలు ఉండవద్దని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని, కష్టపడే వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. కాగా నీలం మధుకు గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుంటుకు శ్రీనివాస్, సుఖేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ చౌరస్తాలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్

ఇబ్బందుల్లో వాహనదారులు

నర్సాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ పది రోజులుగా పనిచేయడం లేదు. దీంతో వాహనాల రాకపోకలకు ప్రయాణికులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చౌరస్తాలోట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో నర్సాపూర్ నుండి తూప్రాన్, సంగారెడ్డి, హైదరాబాద్, మెదక్‌రోడ్డు మార్గాల్లో వాహనాలను తమ ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో వాహనాలు అడ్డదిడ్డంగా రావడంతో ఏ ప్రమాదం జరుగుతుందో తెలియలేని పరిస్థితులు చోటు చేసుకున్నాయి. గతంలో చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. కాగా గత పది రోజుల నుండి ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడంలేదు. ఈ మేరకు ప్రమాదాల నివారణకు ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ను సంబంధిత అధికారులు బాగు చేయించాలని అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటి రైనా సంబందిత అధికారులు స్పందించి నర్సాపూర్ చౌరస్తాలో ట్రాపికన సాఇగ్నల్స్ ను బాగుచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్ లేక అడ్డదిడ్డంగా వెళుతున్న వాహనాలు

మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న శివశంకర్ మహిళా గ్రూపు సభ్యులు

నగదు కాజేసిన ఆర్‌పిపై చర్యలు తీసుకోవాలి

-శివశంకర్ డ్వాక్రా గ్రూపు సభ్యులు

గజ్వేల్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త): పట్టణానికి చెందిన శివశంకర్ డ్వాక్రా గ్రూపు సభ్యులను మోసం చేసి రూ.20 లక్షలు కాజేసిన ఆర్‌పి కృష్ణలీలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కు గ్రూపు సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి చెందిన ఆర్‌పి కృష్ణలీల, మంజుల అనే ఇద్దరు కలిసి ఒకరికొకరు పరిచయంలేని వ్యక్తులం అయిన తమను ఫోటో స్టూడియోకు తీసుకెళ్లి గ్రూపు ఫోటో తీయించి మీ అందరికి కలిపి రూ.20 లక్షల రుణం వస్తున్నట్లు నమ్మబలికి మా యొక్క ఆధార్ కార్డులు తీసుకొని అందరికి యూనియన్ బ్యాంకులో వ్యక్తిగత ఖాతాలు ఓపెన్ చేయడం జరిగిందని, గ్రూపు అవసరాల నిమిత్తం అంటూ ఎలాంటి తీర్మానం రాయకుండానే ఖాళీ గ్రూపు పుస్తకాలలో, ఖాళీ ఓచర్లపై అందరితో సంతకాలు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత 20 లక్షల రుణం ఏమైందంటూ ఆర్‌పి కృష్ణలీలను అడుగగా ఇంకా రాలేదని, బ్యాంకు సర్వర్ సమస్య ఉందని పదే పదే తెలిపిందని, మంజులను అడుగగా రుణం విషయం మరిచిపోయాని కొద్దిమందిని బెదిరించినట్లు తెలిపారు. గ్రామ సమైఖ్య సంఘం ద్వారా శ్రీనిధి రూ.40వేలు, 22వేలను కొద్ది మందికి ఇవ్వడం జరిగిందని, రెండు సంవత్సరాల కాలంలో గ్రూప్ సభ్యులను పరిచయం చేయకుండా సమావేశాలు నిర్వహించకుండా గ్రూపు సభ్యులను ఒకరినొకరు కలువనివ్వకుండా 20 లక్షల రూపాయలను కృష్ణలీల కాజేసిందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని, మొత్తం డబ్బులు రికవరీ చేయాలని, అలాగే మా పేరుతో ఉన్న రుణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గజ్వేల్ పట్టణంలో మరో రెండు గ్రూపులు నెహ్రూ మహిళా సంఘం, సావిత్రి మహిళా సంఘం గ్రూపుల్లో సైతం రుణం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు అనసూయ, బాలమణి, మౌనిక, రజన, సాహితి, స్రవంతి, శ్రీలత, స్వప్న, స్వాతి, శివాని తదితరులు ఉన్నారు.

గొల్లపల్లిలో గ్రాడ్యూయేషన్ దినోత్సవం

కొండాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని గొల్లపల్లిలో బుధవారం అంగన్‌వాడి కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంగన్‌వాడి కేంద్రంలో విద్యను అందుకున్న విద్యార్థులను చదువుతో పాటు ఆటపాటలతో ఉత్సాహ పర్చేందుకు వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్‌వాడి టీచర్‌లు పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ అరుణ, ఆయ అనిత, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

కొండాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: ధరఖాస్తులు చేసుకున్న అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తహసీల్దార్ బి అశోక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాందాపూర్‌లో ధరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి గ్రామంలో విచారణ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, ధరఖాస్తు దారులు పాల్గొన్నారు.


రేషన్ కార్డు దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఫాసిస్ట్ కుట్రలను సంఘటితంగా ఎదుర్కొంటాం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఉద్ఘాటన

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాలు

మెదక్ అర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త: దేశంలో జరుగుతున్న ఫాసిస్టు మతోన్మాద అధిపత్య కుట్రలను సంఘటితంగా ఎదుర్కొంటామని ప్రజాసంఘాలు ముక్తకంఠంతో ప్రకటించాయి. మంగళవారం రాత్రి మెదక్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ ఉల్లంఘనలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పక్షాలతో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. మెదక్ జేఏసీ కన్వీనర్ షేక్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేష్, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బీ. కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిల్ల ఆంజనేయులు, ఎంఐఎం నేత ఫసీ, బీఎస్పీ నేత సిద్ధిరాములు, ఎంఎంఏ నేత ఇష్రత్ అలీ షఫీ, సీనియర్ నేత అప్జల్, డాక్టర్ సూఫీ, జమాత్ ఏ ఇస్లామి హింద్ నేతలు ఫాజిల్, సీనియర్ జర్నలిస్ట్ బొందుగుల నాగరాజు, యూసీపీఏ జిల్లా అధ్యక్షుడు వినయ్, ఎంఆర్ పీఎస్ నేత బాలరాజు, ఇస్లాం మత ప్రబోధకులు ఖలీల్, అక్బర్, నసీర్, సాదతలీ, అస్గర్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా మైనార్టీలు దళితుల లక్ష్యంగా చేసుకొని ఫాసిస్ట్ మతోన్మాద శక్తులు పేట్రేగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని రక్షించాలని ఉద్దేశంతో బుద్ధి జీవులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఏర్పడిందని సభ అభిప్రాయపడింది. ప్రతి అంశంపై సమగ్రమైన అవగాహనతో సంఘటితంగా మాట్లాడకపోతే భారతదేశం మరింత ప్రమాదంలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల హక్కుల గురించి మాట్లాడే సంఘాలు బలహీనపడడం ప్రజాస్వామ్య మౌలిక స్వరూపానికి గొడ్డలిపెట్టుగా మారిందని వాపోయారు. వక్ఫ్ సవరణ ద్వారా ప్రాథమిక హక్కులను హరించే కుట్రను అర్థం చేసుకోవాలన్నారు. ఇది ఫాసిస్టు ధోరణులకు అద్దం పడుతుందన్నారు. భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని శక్తులు ఏకమై పనిచేయాల్సిన అనివార్యత కనిపిస్తుందని వెల్లడించారు. మెదక్ లో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిణామాలు గమనిస్తూ స్పందించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నేత మునోత్ గోపాల్, పాస్టర్ జీవరత్నం, నాయకులు జకీ, ఫాజీల్, షఫీ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు మల్లేశం. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు మల్లేశం. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కాంగ్రెస్ యువజన నాయకుడు దయాసాగర్, పాల్గొన్నారు.

బిజెపి క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న శ్రీనివాస్

కొమురవెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : కొమురవెల్లికి చెందిన బజరంగ్ దళ్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఎక్కలదేవి శ్రీనివాస్ బుధవారం భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు సొడ రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు నారాయణ, నవీన్‌రెడ్డి, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ నిర్మాణానికి రూ. 2 లక్షల విరాళం

విరాళాన్ని అందజేస్తున్న దాత లక్ష్మీశంకర్ తదితరులు

నర్సాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ నిర్మాణానికి దాత 2,25,116 రూపాయిల విరాళాన్ని ఇచ్చారు. పట్టణానికి చెందిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వాహకులు గురుస్వామి సిహెచ్.లక్ష్మీశంకర్ విరాళాన్ని ప్రకటించారు. బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్‌గౌడ్‌తోపాటు ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో శ్రీఅయ్యప్ప ఆలయ ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన ధ్వజస్తంభ నిర్మాణానికి రూ. 2,25,116 ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అశోక్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు దాత లక్ష్మీశంకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు శ్రీఅయ్యప్ప దేవాలయ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు అశోక్ గౌడ్ తెలిపారు.

త్రిశక్తి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : నీలం మధు

నీలం మధును సన్మానిస్తున్న త్రిశక్తి ఆలయ కమిటీ సభ్యులు

గజ్వేల్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త): త్రిశక్తి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో నూతనంగా నిర్మించిన త్రిశక్తి ఆలయాన్ని సందర్శించారు. త్రిశక్తి ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కదుల్ల ఎల్లేశం ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని నీలం మధు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డితోపాటు సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి త్వరలో రోడ్డు నిర్మాణం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం నీలం మధుకు అమ్మవారి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సంయుక్త కార్యదర్శి ఎల్ల శ్రీనివాస్, ముఖ్య కార్యదర్శి కదుల్ల దేవేందర్, కార్యవర్గ సభ్యులు కదుల్ల వెంకటయ్య, బెదరమైన బిక్షపతి, కాటు కళ్యాణ్, జంగపల్లి మధు, కూర గాయల రాంబాబు, మహిళా సభ్యురాలు నందాసు ఇందిర, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు జయరాములు, ఉపాధ్యక్షుడు ఎల్ల వెంకటేశం, బెదరమైన కుమార్, నరేష్, రొట్టెల రవి, కాటు శేఖర్, ఎల్ల సత్యం, రాజు, గుజ్జేటి సాయి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నాం

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి

గజ్వేల్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త): పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని, బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిలో మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దాడిచేసిన ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జమ్మూ కాశ్మీర్ ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

రోడ్లపై ధాన్యాం ఆరబోసి ఇతరుల ప్రాణాలకు హాని కలిగించవద్దు : తొగుట సిఐ లతి

అమ్మదయ అందరిపై ఉండాలి

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

అమ్మవారి దయదాక్షణ్యాలు ప్రజలందరిపై ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం జిల్లేడు చౌదరిగూడెం మండలలోని చెగిరెడ్డి ఘనపూర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలని సూచించారు. గ్రామస్తులు అందరూ ఐక్యమత్యంతో దేవాలయం నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. దేవాలయ నిర్మాణానికి లక్షా రూపాయలను సహాయంగా అందించడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, కృష్ణారెడ్డి, బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, ఆంజనేయులు, శివమోలి, జగన్మోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాపోలు బాలరాజ్, రవి, భాస్కర్, చంద్రబాబు గౌడ్, సలీం, లింగంగౌడ్, వెంకట నరసింహారెడ్డి,శ్రీనివాస్, యాదయ్య, రామచంద్రయ్య, బాలరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దురెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా

- ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

జాబ్ మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి బుధవారం శంషాబాద్‌లో ఉచిత జాబ్ మేళా ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జాబు మేళాను ప్రారంభించి అక్కడికివచ్చిన నిరుద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ స్థాయి కంపెనీలతో చర్చించి స్థానిక నిరుద్యోగుల కోసం జాబ్ మేళాను ఏర్పాటు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న సిద్దురెడ్డి చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. గతంలో కూడా పాలమాకుల ప్రభుత్వ బాలికల ఆదర్శ పాఠశాలను ప్రైవేట్ కళాశాల మాదిరిగా తీర్చిదిద్దారని అన్నారు. విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు లేకుండా సొంత డబ్బులతో అన్ని సౌకర్యాలు కల్పించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. సిద్ధాంతిలో సైతం ప్రాథమిక పాఠశాలకు కొత్త భవనాలను నిర్మించి కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలుకల్పించాలని అన్నారు. ఇలాంటివారిని అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. కందకట్ల సిద్దురెడ్డి మాట్లాడుతూ అనేకమంది విద్యావంతులు స్కిల్ ఉన్న యువతీయువకులు ఉద్యోగాలు లేకుండా తిరగడం తనను బాధించిందని అన్నారు. వారికి ఏదైనా మార్గం చూపాలని సదుద్దేశంతో వివిధ కంపెనీలతో చర్చించి జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేళా ద్వారా ఏ ఒక్కరికి ఉద్యోగం వచ్చి తమ కాళ్ళ మీద తను నిలబడి కుటుంబాన్ని పోషించుకున్నా అదే తమకు ఆనందం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ నాయకులు ఆర్.గణేష్‌గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో శౌచాలయ నిర్మాణం

ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు ప్రారంభంలో పాల్గొన్న నాయకులు

నందిగామ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

నందిగామ మండలం అప్పారెడ్డి గూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు కాలకృత్యములు తీర్చుకోవడానికి బుధవారం శౌచాలయం ప్రారంభించారు. పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమాచారం తెలిసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జడ్పీనిధులతో రూ.3లక్షల75వేలు మంజూరు చేయించారు. నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖలీమ్ ప్రారంభించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల ఇబ్బందులను తొలగించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్ ఎం మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ సీతారాం, నాయకులు సత్యనారాయణగౌడ్, ఎం.ప్రభాకర్, ప్రభు, చిందం నరసింహులు గ్రామం గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జమ్ము కాశ్మీర్లో ఉగ్రదాడి క్షమించరానిది

-ఉగ్రదాడిని ఖండించిన నందిగామ నేతలు

నందిగామ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

జమ్ము కాశ్మీర్లో మంగళవారం జరిగిన ఉగ్రదాడిని నందిగామ మండలానికి చెందిన పలువురునాయకులు తీవ్రంగాఖండించారు. భారత పర్యాటకులపై ఉగ్రమూకల దాడి క్షమించరానిదని నందిగామ కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల బాల్‌రెడ్డి, మండల సదర్ ఉత్సవకమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్‌యాదవ్, యువనేత్తా లక్ష్మణ్‌కుమార్‌లు అన్నారు. అమాయక ప్రజలపై ఉగ్రదాడి ఒక పిరికిపందలచర్యగా వారు అభివర్ణించారు. ఉగ్రదాడిని నీచమైన, అమానవీయ చర్యగా పేర్కొన్నారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన శత్రుమూకలను ప్రభుత్వం విడిచిపెట్టొద్దని, వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. దాడిలో మృతి చెందినవారికి సంతాపం తెలుపుతూ గాయపడినవారు త్వరగా కోలుకో వాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

ఉగ్రదాడి అమానుషం...

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎం.డి.ఇబ్రహీం

షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

పహల్గాం ఘటనలో ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకరమని షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత ఇబ్రహీం ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయన స్థానికమీడియాతో మాట్లాడుతూ.. ఉగ్రవాదానికి బలి అయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలియజేస్తున్నట్లు ఇబ్రహీం పేర్కొన్నారు. ఈఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యాటకులను రక్షించే ప్రయత్నంచేసి ఉగ్రవాదుల చేతిలో బలైపోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఘటనకు సంబంధించి వాస్తవాలను వెలికి తీసి కారణమైన ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా చంపాలని ఆయన డిమాండ్‌చేశారు. దేశంలో ఆర్మీవెంట అన్నివర్గాల ప్రజలు ఉన్నారని అందరూ ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని నశింపజేయడమే కోరుతున్నారని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలియజేస్తూ, ఈఘటనలో గాయపడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఉగ్రవాదుల దాడులు క్షమించరాని నేరం

-ఉగ్రదాడిని ఖండించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు



ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనపై షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించరాని నేరమని పేర్కొన్నారు. అమాయక భారత పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని బహిరంగ ప్రదేశాల్లో ఉరి తీయాలని ఎమ్మెల్యే డిమాండ్‌చేశారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్య అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అభివర్ణించారు. ఉగ్రదాడిని తీవ్రంగాఖండిస్తున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించినవారి ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పర్యాటక దేశ పౌరులపై విచక్షణారహితంగా తుపాకులతో దాడి చేయడాన్ని షాద్‌నగర్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్, కాంగ్రెస్‌పార్టీ మాజీఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, విశ్వహిందూపరిషత్ క్షేత్రప్రముఖ్ బండారి రమేష్, కేశంపేటమాజీజడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, బిఎస్సి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం ఋషికేష్, బిఆర్ఎస్ నాయకుడు అందె మహేశ్వర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది శ్రీనివాసులుగుప్తా, సామాజికవేత్త నీల రవీందర్, అగ్గనూరు బస్వం, మహ్మద్ ఇబ్రహీంలు వేర్వేరు ప్రకటనల్లో ఉగ్రవాదులదాడిని ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

హిందువులనే లక్ష్యంగా ఉగ్రవాదుల దాడి

ఆమన్‌గల్లు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

హిందువులనే లక్ష్యంగా పెట్టుకుని వారిని ఉగ్రవాదులు కాల్చి చంపారని ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపిపార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆమనగల్ మున్సిపాలిటీలో అటల్ బిహారి వాజ్పేయి చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనంచేయడం జరిగింది. విషాదకర సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన కర్నాటి విక్రమ్‌రెడ్డి జమ్మూ-కాశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లోని లోయను సందర్శించడానికి వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపినదాడిలో 30మందికి పైగా పర్యాటకులు మృతిచెందడం పట్ల బిజెపిపార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కర్నాటి విక్రమ్‌రెడ్డి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ఈ ఉగ్రమూకల దాడిలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. మోడీ నేతృత్వంలో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా నాయకత్వంలో ఉగ్రవాదుల ఏరివేతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసిందని అన్నారు. ఈనేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటెలిజెన్స్ విభాగాన్ని అప్రమత్తం చేసి పర్యాటక ప్రాంతాలలో, రద్దీగా ఉన్న ప్రాంతాలలో అదనపు బలగాలతో నిఘాపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆమనగల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, ఆమనగల్ మండలం బిజెవైఎం అధ్యక్షుడు శ్రీనివాస్, ఆమనగల్ మున్సిపాలిటీ బిజెవైఎం అధ్యక్షుడు నాగిళ్ల సందీప్, కల్వకుర్తి అసెంబ్లీ కోకన్వీనర్ గోరటి నరసింహ, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, కౌన్సిలర్స్ ఝాన్సీ శేఖర్, కృష్ణయాదవ్, కృష్ణనాయక్, చెన్నకేశవులు, శ్రీకాంతసింగ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెవైఎం కోకన్వీనర్ రవిరాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపిపార్టీ మీడియా ఇన్చార్జ్ పద్మ ప్రశాంత్, నరేందర్ రాథోడ్, సాయిబాబా, వెంకటేష్, నరసింహ, రాఘవేందర్, టిల్లుయాదవ్, శ్రీశైలం, శ్రీను, బాలునాయక్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ శాంతి ర్యాలీ

ఆమనగల్లులో శాంతి ర్యాలీ చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

ఆమనగల్లు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ శాంతిర్యాలీ నిర్వహించింది. పట్టణ అధ్యక్షుడు పత్యనాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీశ్రేణులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు. ఈమేరకు హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై పొడవాటి జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధంచేసి ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. దేశం యావత్తు ఏకమై ఉగ్రవాద చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్‌గౌడ్, ఖలీల్, మాజీ ఎంపిటిసి కుమార్, సరిత పంతునాయక్, మాజీకౌన్సిలర్ రాధా వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ గుత్తి బాలస్వామి, హేమ్లానాయక్, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమేష్‌నాయక్, సుభాష్, యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్‌నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, ఏనుముల రమేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, సైదులుగౌడ్, కొమ్ము ప్రసాద్, సతీష్, మహేష్ నేత, శ్రీనునాయక్, మాల్యానాయక్, శ్రీకాంత్‌నాయక్, మణిపాల్‌నాయక్, పత్య, గణేష్‌నాయక్, రాములు, శివ, ఉమ్లానాయక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తకావిష్కరణ

ఇబ్రహీపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రమేశ్ రచించిన భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో పాలసీ విధానం, సవాళ్లు అనే అర్థశాస్త్ర పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ రమేశ్ అందరికీ అర్థమయ్యేరీతిలో భారతదేశ ఆర్థిక అభివృద్ధి పాలసీవిధానాన్ని, సవాళ్లను ఎంతో పరిశోధనాత్మకంగా రచించారని కొనియాడారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డాక్టర్ చింతల రాకేశ్ భవాని వ్యవహరించగా, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ కె.సురేష్, అధ్యాపకులు డిఎస్ఎస్ఆర్ కృష్ణ, నరేందర్‌రెడ్డి, డాక్టర్ మాధవి, రవికుమార్, డాక్టర్ డివి రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చేవెళ్లను ప్రథమస్థానంలో అభివృద్ధిచేస్తా

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

రోడ్డు శుభ్రపరిచే యంత్రం, డోజర్‌ను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

రాష్ట్రంలో చేవెళ్ల మున్సిపాలిటీని ప్రథమస్థానంలో అభివృద్ధి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీకేంద్రంలో నూతనంగా కొనుగోలు చేసిన రోడ్డు శుభ్రపరిచే యంత్రంను, డోజర్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన చేవెళ్ల మున్సిపాలిటీని అభివృద్ధిచేయడమే లక్ష్యంగా నిధులను మంజూరు చేస్తామన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీపరిధిలోని చేవెళ్ల, మల్కాపూర్, ఊరెళ్ల, రామన్నగూడ, దామరిగిద్ద, ఇబ్రహింపల్లి, పల్గుట్ల, కందవాడ, పామెన, మొండివాగు, మల్లారెడ్డిగూడ, దేవునిఎర్రవల్లి గ్రామాలల్లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలల్లోని సమస్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాండు, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు రాములు, ససంతం, బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి, రామచంద్రయ్య, బండారి శైలజ, గోపాల్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, జాంగిర్, మోహన్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపాలిటి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్‌నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆగిరెడ్డి, మాదవరెడ్డి, ఎండి ఖలీల్, మల్కాపూర్ వెంకటేష్, రవిందర్, మద్దేల శ్రీనివాస్, మల్గారి వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు గంగి యాదయ్య, టెకులపల్లి శ్రీనివాస్, మహిళాకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు దేవర సమత తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలుకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-పిఏసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్

కొడంగల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కొడంగల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

ప్రభుత్వ మద్దతుధరతో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, మాజీఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ అన్నారు. బుధవారం మండలంలోని హుస్నాబాద్, పర్సాపూర్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడిపండించిన ధాన్యాన్ని మధ్య దళారులను అశ్రయించి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్ ఆయా గ్రామాల మాజీసర్పంచ్‌లు పకీరప్ప, సయ్యద్ అంజద్, శ్రీనివాస్‌రెడ్డి లతోపాటు గ్రామకమిటీ అధ్యక్షులు టి.భీములు, మల్లేశం పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

శంకర్‌పల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

తమభూములను తమకు అప్పగించాలని డిమాండ్‌చేస్తూ కొండకల్ తండా వాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 13వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా దీక్షలో కూర్చున్న పలువురు గిరిజనులు మాట్లాడుతూ 82ఎకరాల గిరిజనులకు సంబంధించిన భూమిని బడా పారిశ్రామికవేత్తలు అక్రమంగా కబ్జాచేసి ఆక్రమించుకుంటే ప్రభుత్వం చూస్తూ మిన్నకుండి పోయిందన్నారు. ఈవిషయమై పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు

-తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

-పోటీ మహారాజ్ దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

-శుభాకాంక్షలు తెలిపిన ఆర్బీఓఎల్ సిఈఓ శ్రీనివాస్‌రెడ్డి



దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

దేవాలయాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని పోటీ మహరాజ్ దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమక్షంలో దేవాలయ చైర్మన్‌గా ప్రసాద్‌గౌడ్, సభ్యులుగా ఎస్.రాజ్‌కుమార్, ఎ.నవీన్‌కుమార్, ఎ.జగన్నాథ్, ఎన్.సిద్దమ్మ, కె.శ్రీనివాస్, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా కె.అనంత్‌భట్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ దేవాలయ పాలకవర్గం దేవాలయ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. దేవాలయ అభివృద్ధికి తమవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో తాండూరు మున్సిపల్ మాజీ వైస్‌పర్సన్ స్వప్న పరిమళ్, మాజీ కౌన్సిలర్ విజయాదేవి, టిపిసిసి ప్రధానకార్యదర్శి ధారా సింగ్, కాంగ్రెస్ నాయకులు డా.సంపత్‌కుమార్, దేవాలయాల చైర్మన్లు పటేల్ కిరణ్‌కుమార్. పి.బస్వరాజ్, నాయకులు అబ్దుల్ రవూఫ్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్లు ప్రభాకర్‌గౌడ్, సోమశేఖర్, ఈఓ తాడెం నరేందర్, నేతలు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు దేవాలయ నూతన పాలకవర్గ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన గురుకుల మాణిక్యాలు

మొయినాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

2024,25 విద్యాసంవత్సరంలో ఇంటర్‌మీడియట్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల శంకర్‌పల్లి కళశాల నుండి మెరిసిన మట్టిలోని మాణిక్యాలు, విద్యను వ్యాపారం చేసి లక్షల ఫీజులు వసూలుచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మెరిసిన మొయినాబాద్ మున్సిపాలిటీలోని శంకర్‌పల్లి గురుకుల ఇంటర్‌కళాశాల విద్యార్థుల పట్ల పలువురు ప్రశంసలు కురిపించారు. అభినందనలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.రమాదేవి మాట్లాడుతూ మావిద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చినందుకు ఎంతగానో సంతోషిస్తున్నట్లు, విద్యార్థులను ఆస్థాయికి చేరేలా తీర్చిదిద్దిన అధ్యాపకులకృషి మరవలేమన్నారు, వికారాబాద్ జిల్లా జైదుపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ లావణ్య కూతురు సియల్ శ్రీవర్ష 992, ఖైరతాబాద్ ప్రాంతంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నటువంటి సురేష్ లక్ష్మి కూతురు, కె.తేజస్విని 992, భైపిసి విద్యార్థులు కొడంగల్ గ్రామానికి చెందిన చంద్రప్ప, షకీరమ్మ పుత్రిక బి.అనుషా 958, తాండూరు ప్రాంతానికి చెందిన నాగేంద్రప్ప, జయమ్మ కూతురు ఎం.శిరీష 952, భైపిసి మొదటి సంవత్సర విద్యార్థులు ముబారక్‌పూర్ గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన సత్యనారాయణ సత్తెమ్మ కూతురు కె.భానుప్రియ 436, శంకర్‌పల్లి మండలం రామంతపురం గ్రామానికి చెందిన మల్లేశం, శశికళ కూతురు, ఎ.నిహారిక 427 మార్కులు సాధించారు. శంకర్‌పల్లి కళాశాల నుండి మెరిసిన మాణిక్యాలకు గురుకులాల అధికారులు, పలువురు పెద్దలు అభినందించారని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా వారికి పత్రికాముఖంగా శుభాకాంక్షలు తెలిపారు.

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ ప్రతినిధి పర్వతాలు

శంషాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:

తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడిగా మారగోని ప్రవీ